# 1907లో తీసుకొచ్చిన మొదటి రెవెన్యూ చట్టం?




(గ్రూప్స్, ఆర్ఆర్‌బీ ప్రత్యేకం)

## ఎకానమీ

- ప్రపంచంలో మొదట భూ సంస్కరణలు గ్రీస్ దేశంలో అమలయ్యాయి.
- భారత్‌లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అమల్లోకి వచ్చాయి. కాగా ఆధునిక కాలంలో మొదటగా రష్యా దేశం 1920వ దశకంలో వీటిని అమలు చేసింది. భూ సంస్కరణల సామాజిక లక్ష్యం ప్రధాన న్యాయాన్ని సాధించడం. ఆ వివరాలు తెలుసుకుందాం.

**తెలంగాణలో భూ సంస్కరణలు**

- భారత రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో భూ సంస్కరణలు అనే అంశం పొందుపరచబడింది. దేశంలో మొదటిసారి కేరళ రాష్ట్రంలో భూ సంస్కరణలు అమలు చేశారు.
- దేశంలో విజయవంతంగా భూ సంస్కరణలు చేపట్టిన రాష్ట్రాలు- పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్
- అధిక లోపాలతో గల భూ సంస్కరణల చట్టాలు చేసిన రాష్ట్రాలు- బీహార్, కర్ణాటక, ఒడిశా, రాజస్థాన్

**భూ సంస్కరణలు-రాజ్యాంగ సవరణలు**

- 1వ రాజ్యాంగ సవరణ : 1951
- 17వ రాజ్యాంగ సవరణ: 1964
- 28వ రాజ్యాంగ సవరణ: 1971
- 47వ రాజ్యాంగ సవరణ: 1984
- 66వ రాజ్యాంగ సవరణ: 1990
- 78వ రాజ్యాంగ సవరణ: 1995

**జమీందారీ విధానం**

- ఈ విధానం ప్రవేశపెట్టిన గవర్నర్ జనరల్- లార్డ్ కారన్‌వాలీస్. రూపకర్త- జాన్ షోర్. ఈ విధానాన్ని 1793లో అమలు చేశారు. మొదట బెంగాల్‌లో ప్రవేశపెట్టారు. ఈ విధానంలో రైతుకు, ప్రభుత్వానికి ప్రత్యక్ష సంబంధం ఉండదు.
- ఈ విధానంలో శిస్తు 20 నుంచి 40 సంవత్సరాల వరకు మారకుండా ఉండేది. భూమి శిస్తు వసూలు చేసే హక్కును వేలంపాట ద్వారా పొందినవారినే జమీందారుగా గుర్తించేవారు. ఈ విధానం బెంగాల్, వారణాసి, ఉత్తర కర్ణాటక (కూర్గ్), మద్రాస్‌లో అమల్లో ఉండేది.

**రైత్వారీ విధానం**

- ఈ విధాన రూపకర్తలు రీడ్, మన్రో. రైతులు నేరుగా ప్రభుత్వానికి శిస్తు చెల్లిస్తారు. శిస్తు అధికంగా ఉండేది. బొంబాయి, అసోం, మద్రాస్ ప్రాంతాల్లో ఈ విధానం అమల్లో ఉండేది.
- 1796లో తమిళనాడులోని బారాముల్ జిల్లాలో మొదటిసారిగా అమలు చేశారు. తెలంగాణలో కూడా దీన్ని ప్రవేశపెట్టారు. 1820లో మార్క్స్ వెస్ట్ ఆఫ్ హేస్టింగ్స్ కాలంలో ఈ విధానం పూర్తి స్థాయిలో అమలు చేశారు.

**మహల్వారీ విధానం**

- దీన్ని అమలు పరిచిన గవర్నర్ జనరల్ లార్డ్ విలియం బెంటింక్. 1833లో అమలు చేశారు. ఈ విధానంలో భూమికి సంబంధించిన హక్కులు గ్రామం ఆధీనంలో ఉంటాయి. పంజాబ్, మధ్య భారతదేశం, ఆగ్రా ప్రాంతాల్లో ఈ విధానం అమలు చేశారు.
- దేశంలో స్వాతంత్ర్యం నాటికి వివిధ భూమి శిస్తు విధానాల కింద సేద్యం చేసిన భూమి శాతం.
  1. జమీందారీ విధానం : 19 శాతం
  2. రైత్వారీ విధానం : 52 శాతం
  3. మహల్వారీ విధానం : 29 శాతం
- తెలంగాణ ప్రాంతం ఇనాముల రద్దు చట్టం-1955
- హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటీ సూచనల మేరకు హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం 1955లో ఇనాం భూములను రద్దు చేస్తూ బిల్లును రూపొందించింది.
- మత సంబంధమైన ఇనాములు, సేవల నిమిత్తం ఇచ్చిన ఇనాములను మినహాయించి మిగతా ఇనాంలు అన్నీ రద్దవుతాయని ఈ చట్టం స్పష్టం చేసింది.
- ఈ చట్టం కౌలుదార్లకు యాజమాన్యపు హక్కులు కల్పిస్తూ రక్షణ ఇచ్చింది.
- ఇనాందారు కుటుంబం కమతంగా నిర్ధారించిన భూమికి 4 1/2 రెట్ల భూమిని ఇనాందారు దగ్గర ఉంచి, మిగతా భూమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చు.
- చట్టం నిర్ధారించిన భూమి కంటే ఇనాందారు వద్ద ఎక్కువ భూమి ఉండి, ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నప్పుడు అతనికి నష్టపరిహారం చెల్లించాలి.
- ప్రభుత్వానికి చెల్లించాల్సిన శిస్తుకు, అప్పటివరకు ఇనాందారు చెల్లిస్తున్న బాటకానికి మధ్య గల తేడాకు 25 రెట్లు పరిహారంగా నిర్ణయించారు.
- కౌలుదార్ల విషయంలోనూ కుటుంబ కమతానికి 4 1/2 రెట్ల భూమి కౌలుదారు సాగు చేసుకోవచ్చు.
- కౌలుదారు కుటుంబ కమతం నిర్ధారించేటప్పుడు అతనికి గల సొంత భూమిని పరిగణనలోకి తీసుకుంటారు.
- శాశ్వత, రక్షిత, అరక్షిత కౌలుదార్లకు కూడా ఈ చట్టం ద్వారా నష్ట పరిహారం చెల్లించారు. ఈ చట్టం 1967 వరకు అమలైంది.
- 1970 మార్చిలో హైకోర్టు ఈ చట్టాన్ని కొట్టివేస్తూ ఇనాంలు రద్దు చేస్తూ తీర్పునిచ్చింది.
- గమనిక: 1985లో రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు ఆదేశాలు అనుసరించి ఇనాందార్లకు రూ.15.2 కోట్ల నష్ట పరిహారం చెల్లించి ఇనాం భూములను స్వాధీనపరచుకుంది. ఇనాం భూములు పొందిన రైతులకు స్పష్టమైన హక్కులు సంక్రమించలేదు. ఇనాం భూములు సాగు చేస్తున్న లబ్ధిదారులకు చట్టపరమైన హక్కులు లేకపోవడం వల్ల ఇది వ్యవసాయ రంగ అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం పడింది.
- ఈ అంశాలను పరిశీలించిన కోనేరు రంగారావు కమిటీ 1973 వరకు ఇనాం భూమి స్వాధీనంలో ఉన్నవారి వివరాలు, సంబంధిత భూమి రికార్డుల పరిశీలన చేసి లబ్ధిదారులకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని కమిటీ తెలిపింది. అయినా అవి ఆశించిన స్థాయిలో అమలు కాలేదు.

**తెలంగాణలో కౌలు సంస్కరణలు**

- వ్యవసాయమే జీవన వృత్తిగల వ్యవసాయదారులు భూములపై యాజమాన్యపు, అనుభవపు హక్కులను కోల్పోయి కౌలుదారులుగా మారిపోయారు.
- కౌలు పరిమాణం అధికంగా ఉండేది. కౌలు భద్రత లేదు.
- కౌలుదారులు ప్రతి సంవత్సరం కౌలును పునరుద్ధరించుకోవాలన్నా (లేదా) కొత్తగా భూమిని కౌలుకు పొందాలన్నా భూ యజమానులకు కానుకలను సమర్పించుకోవాలి.
- కౌలుదారులు ఎలాంటి వేతనాలు తీసుకోకుండా సేవలు చేయాలి. తెలంగాణలో 3 రకాల కౌలు విధానాలుండేవి. అవి:
  1. గల్లా మక్తా 2. బెత్తాయి 3. సర్బేఖాస్

1. **గల్లా మక్తా:** పండిన పంటతో సంబంధం లేకుండా నిర్దిష్ట పరిమాణంలో (లేదా) స్థిరమైన కౌలు చెల్లించడం. ఉదా: ఎకరానికి ఐదు బస్తాలు (లేదా) ఆరు బస్తాలు.
2. **బెతాయి:** ఈ విధానంలో పండిన పంట ఆధారంగా కౌలును నిర్ణయిస్తారు. పండిన పంటలో నిర్దిష్ట భాగం 1/4 (లేదా) 1/5 వంతు కౌలుగా చెల్లించడం.
3. **సర్బేఖాస్:** ఈ విధానంలో కౌలును నగదు రూపంలో చెల్లించేవారు. ఎకరానికి రూ.20 (లేదా) రూ.25 చెల్లించేవారు.

- హైదరాబాద్ రాష్ట్రంలో కౌలు విధానాలను సంస్కరించాలని నిర్ణయించి 1907లో తీసుకొచ్చిన మొదటి చట్టం- మల్ ఘుజరీ ల్యాండ్ రెవెన్యూ చట్టం.

**గమనిక:** ఇది మొదటి భూ సంస్కరణ చట్టం

- ఈ చట్టం ప్రకారం కౌలుదార్లకు కౌలు భద్రతను కల్పించారు. కౌలుదార్ల స్థితిగతులను పరిశీలించడానికి 1939లో నిజాం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ- ఎంఎస్ భరూచా కమిటీ. దీని ప్రకారం కౌలుదార్లను 2 రకాలుగా విభజించారు.
  1. షక్మీదార్ 2. ఆసామి షక్మీదార్

1. **షక్మీదార్:** షక్మీదార్ అంటే జిరాయితీ హక్కుదారులు (లేదా) రక్షిత కౌలుదారులు అని అర్థం. 12 సంవత్సరాల పాటు కౌలు చేసిన కౌలుదారులను షక్మీదారులుగా గుర్తించారు. ఈ కౌలుదారులు భూ యజమానికి కౌలు చెల్లిస్తున్నంత కాలం కౌలుదారులను కౌలు నుంచి తొలగించరు.
2. **ఆసామీ షక్మీదార్:** జిరాయితీ హక్కులు లేనివారు. అరక్షిత కౌలుదారులు/తాత్కాలిక కౌలుదారులు. ఈ కౌలుదారులు 12 సంవత్సరాల కంటే తక్కువ కాలం సాగు చేస్తున్న కౌలుదారులు. ఈ కౌలుదారులను భూస్వామి కౌలు నుంచి ఎప్పుడైనా తొలగించవచ్చు.

**గమనిక:** ఎంఎస్ భరూచా కమిటీ సిఫారసుల మేరకు 1944లో ఆసామీ షక్మీ చట్టాన్ని ప్రకటించారు.

**ఆసామీ షక్మీ చట్టం-1944**

- ఈ చట్టం ప్రకారం ఆరు సంవత్సరాలు వరుసగా కౌలు చేసిన వారిని షక్మీదారు అని, ఆరు సంవత్సరాల కంటే తక్కువ కాలం కౌలు చేసిన కౌలుదారులను ఆసామీ షక్మీదారులుగా గుర్తించారు.
- దీని ప్రకారం ఆరు సంవత్సరాలు వరుసగా కౌలు చేసిన ఆసామీ షక్మీదారుడిని తొలగించే హక్కు భూస్వామికి ఉండదు.
- హైదరాబాద్‌లోని వ్యవసాయ సంస్కరణల కమిటీ ఇచ్చిన సూచనల మేరకు 1950, జూన్‌లో హైదరాబాద్ కౌలు చట్టం అమల్లోకి వచ్చింది.
- ఈ చట్టానికి సవరణలు చేస్తూ 1952లో హైదరాబాద్ తొలగింపు నిలుపుదల ఆర్డినెన్స్ తీసుకొచ్చారు.

**హైదరాబాద్ కౌలు చట్టం-1950**

- హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటీ సిఫారసుల మేరకు 1950లో కౌలుదారులకు భద్రత కల్పించడానికి ఈ చట్టాన్ని చేశారు.
- మత సంబంధమైన, చారిటబుల్ ట్రస్ట్ ఇనాం భూములకు తప్ప మిగతా అన్ని భూములకు ఈ చట్టం వర్తిస్తుంది. ఈ చట్టం ప్రకారం కౌలు ఒప్పందం తప్పనిసరిగా లిఖితపూర్వకంగా ఉండాలి.
- 1933 నుంచి 1943 మధ్య కాలంలో వరుసగా ఆరు సంవత్సరాలు (లేదా) 1948 నుంచి ఆరు సంవత్సరాలు కౌలుదారులుగా ఉన్నవారిని రక్షిత కౌలుదారులుగా గుర్తించారు. వీరిని తొలగించడానికి వీలు లేదు.
- ఆరు సంవత్సరాల కంటే తక్కువ కాలం కౌలు చేసిన వారిని అరక్షిత కౌలుదారులుగా గుర్తించారు. వారిని ఎప్పుడైనా తొలగించవచ్చు.
- కౌలు పరిమాణానికి సంబంధించి భూమి యజమానికి, కౌలుదారుకు మధ్య అంగీకారం లేనట్లయితే ఎవరైనా న్యాయ స్థానాన్ని ఆశ్రయించవచ్చు.
- కౌలుదారు కౌలు భూమిని ఉప కౌలుకు ఇచ్చినా మొత్తంగా ఇతరులకు కౌలు ఇచ్చినా కౌలు ఒప్పందం రద్దవుతుంది.
- భూ యజమాని సొంతంగా సేద్యం చేయాలనుకున్న, కౌలుదారు భూమిని అన్యాక్రాంతం చేశాడని భావించినా న్యాయస్థానం నుంచి నెల ముందు నోటీసును జారీ చేసి కౌలు నుంచి తొలగించవచ్చు.
- కౌలుదారు కౌలు భూమిని ఏ సహకార సంఘంలో అయినా తనఖా పెట్టి రుణం పొందవచ్చు. ఈ చట్టంలోని లోపాలను ఆధారంగా చేసుకొని రక్షిత కౌలుదారులను బలవంతంగా కౌలు నుంచి తొలగించారు.
- తెలంగాణ ప్రాంతంలో కూడా పెద్ద ఎత్తున కౌలుదార్లను కౌలు నుంచి తొలగించారు. దీన్ని గమనించిన హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం 1952లో Hyderabad Prevention of Aviction Ordinance ( హైదరాబాద్ తొలగింపుల నిలుపుదల)ను ప్రకటించింది.
- దీన్నే హైదరాబాద్ కౌలు, వ్యవసాయ భూముల సవరణ బిల్లు 1953గా తీసుకొచ్చారు.

**భూకమతాల గరిష్ట పరిమితి చట్టం**

- కౌలుదారుల రక్షణ చట్టాల వైఫల్యం, భూస్వాముల వద్ద వేలాది ఎకరాల భూమిని, భూమి లేని వారికి ఇవ్వాలంటే గరిష్ట పరిమితి చట్టాలు తీసుకురాక తప్పలేదు.
- 1966లో ప్రణాళిక సంఘం, జాతీయ అభివృద్ధి మండళ్ల ఆధ్వర్యంలో భూ సంస్కరణల అమలు తీరు అధ్యయనానికి కమిటీ వేశారు.
- ఈ కమిటీ 1963 నాటికి 8.6 లక్షల ఎకరాలు సాగు చేస్తున్న 1.35 లక్షల మంది కౌలుదార్లకు ఎలాంటి రక్షణ లేదని, వేలాది ఎకరాలు భూస్వాముల చేతుల్లో ఉన్నాయని తెలిపింది.
- గత చట్టాలు ఇచ్చిన రక్షణలు కౌలుదార్లకు సక్రమంగా చేరలేదని 55 శాతం కౌలుదార్లకు రక్షణ కల్పించాలని అభిప్రాయపడింది.
- హైదరాబాద్ రాష్ట్రంలో కౌలు వ్యవసాయ ఖర్చులు (50 శాతం) తీసివేయగా రూ.800 నికర ఆదాయం ఇచ్చే కమతం కుటుంబ కమతం.
- 1958లో ఆంధ్రప్రదేశ్‌లోని వ్యవసాయ భూములపై పరిమితి విధించడానికి రాష్ట్ర అసెంబ్లీలో ఒక బిల్లును ప్రవేశపెట్టారు.

**భూ గరిష్ట పరిమితి చట్టం- 1961**

- 1961, జూన్ 1న ఈ బిల్లు చట్టంగా రూపొందింది.

**ముఖ్యాంశాలు**

- ఈ చట్టం ప్రకారం కుటుంబానికి ప్రాంతం, పంట, సాగునీటి వసతిని బట్టి కుటుంబ కమతం నిర్ణయించాయి. కుటుంబ కమతం అంటే కుటుంబానికి సంవత్సరం పొడవు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ కనీస అవసరాలకు కావాల్సిన ఆదాయాన్ని ఆర్జించడానికి గల భూ విస్తీర్ణం.
- భూమి శిస్తు పంట ఆధారంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమికి కొంత నష్టపరిహారం చెల్లించాలి.
- ఒక వ్యక్తికి సంవత్సరానికి నికర ఆదాయం రూ.3,600 ఇచ్చే భూమిని గరిష్ట పరిమితిగా నిర్ణయించారు.
- ఈ చట్టం ప్రకారం మాగాణి భూమిని 5 రకాలు (A, B, C, D, E)గా మెట్ట భూమిని మూడు రకాలు (F, G, H) గా వర్గీకరించారు. ఈ చట్టం ప్రకారం భూమి గరిష్ట పరిమితి, కనిష్ట పరిమితికి నాలుగున్నర రెట్లుగా నిర్ణయించారు.

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

### విద్య, ఉద్యోగ సమాచారం

**ఇస్రోలో...**

**ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 83
- పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్, సైంటిఫిక్ అసిస్టెంట్, లైబ్రరీ అసిస్టెంట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 18
- వెబ్‌సైట్: http://www.vssc.gov.in

**సీడాక్‌లో...**

**సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీడాక్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 311
- పోస్టులు: ప్రాజెక్ట్ అసోసియేట్, సీనియర్ ప్రాజెక్ట్ ఇంజినీర్, ప్రాజెక్ట్ మేనేజర్, ప్రాజెక్ట్ ఆఫీసర్, ప్రాజెక్ట్ సపోర్ట్ స్టాఫ్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 20
- వెబ్‌సైట్: www.cdac.in

**బీడీఎల్ లో...**

**హైదరాబాద్‌లోని భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 5
- పోస్టులు: సీనియర్ మేనేజర్, మేనేజర్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 16
- వెబ్‌సైట్: https://bdl-india.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

- గ్రూప్-డి,ఆర్.ఆర్.బి : సైన్స్‌అండ్ టెక్నాలజీ,హిస్టరీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# దేశంలో పారిశ్రామిక ఉత్పత్తి సూచికను ఏ సంస్థ ప్రచురిస్తుంది?


(గ్రూప్-డీ, ఆర్ఆర్‌బీ ప్రత్యేకం)

## కరెంట్ అఫైర్స్

1. భారత ప్రభుత్వం రిండియా సిల్క్ ఖాసీ చేనేతకు జీఐ ట్యాగ్‌తో గుర్తించింది. ఖాసీ చేనేత ఏ రాష్ట్రానికి చెందినది?
   1) అసోం 2) మిజోరం
   3) మేఘాలయ 4) సిక్కిం
2. ఏ రాష్ట్రం డా.భీమ్‌రావ్ అంబేద్కర్ పేరు మీద నూతన వన్యప్రాణుల అభయారణ్యాన్ని ప్రకటించింది?
   1) ఒడిశా 2) మధ్యప్రదేశ్
   3) గుజరాత్ 4) కర్ణాటక
3. దేశంలో పారిశ్రామిక ఉత్పత్తి సూచికను ఏ సంస్థ ప్రచురిస్తుంది?
   1) సెంట్రల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్
   2) నీతి ఆయోగ్
   3) సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా
   4) మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ
4. గౌరవ్ అనే Long range glideబాంబ్‌ను ప్రయోగించిన సంస్థ ఏది?
   1) ఇస్రో
   2) హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్
   3) డీఆర్‌డీవో
   4) భారత్ డైనమిక్స్ లిమిటెడ్
5. షెడ్యూల్డ్ కులాల్లో రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేసిన మొదటి రాష్ట్రం ఏది?
   1) ఏపీ 2) తెలంగాణ
   3) కర్ణాటక 4) తమిళనాడు
6. ఐసీసీ పురుషుల క్రికెట్ కమిటీ చైర్మన్‌గా తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?
   1) సౌరవ్ గంగూలీ
   2) అనిల్ కుంబ్లే
   3) జై షా 4) వీవీఎస్ లక్ష్మణ్
7. ఐపీఎల్ చరిత్రలో 1000 బౌండరీలు కొట్టిన తొలి ఆటగాడు ఎవరు?
   1) రోహిత్ శర్మ 2) కేఎల్ రాహుల్
   3) విరాట్ కోహ్లీ 4) ఎంఎస్ ధోని
8. తొలి భారత్-ఆఫ్రికా సముద్ర మారిటైమ్ విన్యాసాన్ని ఏ దేశం నిర్వహించనుంది?
   1) కెన్యా 2) ఇండియా
   3) టాంజానియా 4) దక్షిణాఫ్రికా
9. జమ్మూ కశ్మీర్, లడఖ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు నియమితులయ్యారు?
   1) జస్టిస్ రాజేశ్ బిందాల్
   2) జస్టిస్ ఎస్ మురళీధర్
   3) జస్టిస్ అరుణ్ పల్లి
   4) జస్టిస్ టీఎస్ శివజ్ఞానం
10. డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన లేజర్ డైరెక్టెడ్ ఆయుధ వ్యవస్థ ఎంకే-IIఎ పరిధి ఎంత?
    1) 10 కి.మీ 2) 5 కి.మీ
    3) 15 కి.మీ 4) 20 కి.మీ
11. పైలట్ ఇ-ఆర్‌టీ ప్రాజెక్టు ద్వారా కర్ణాటకలోని ఏ రెండు నగరాలను అనుసంధానం చేయనున్నారు?
    1) బెంగళూరు, మైసూరు
    2) మంగళూరు, ఉడుపి
    3) బెళగావి, బళ్లారి 4) హుబ్బాల్లి, ధన్వాడ్
12. బీమా పంపిణీ నిబంధనలను పాటించనందుకు ఫ్లిప్‌కార్ట్ ఇంటర్నెట్ ప్రైవేట్ లిమిటెడ్‌పై రూ.1.06 కోట్ల జరిమానా విధించిన సంస్థ ఏది?
    1) SEBI 2) RBI
    3) IRDAI 4) CCI
13. మారిషస్ ఇటీవల సౌరశక్తిపై దృష్టి సారించిన ఏ అంతర్జాతీయ సంస్థతో కంట్రీ పార్టనర్‌షిప్ ఫ్రేమ్‌వర్క్‌పై సంతకం చేసిన మొదటి ఆఫ్రికన్ దేశం ?
    1) United Nations Environment Programme
    2) International Renewable Energy Agency
    3) Word Solar Council
    4) International Solar Alliance
14. గూగుల్ నూతనంగా ప్రారంభించిన ఏడోతరం ఏఐ చిప్ పేరు ఏమిటి?
    1) Red wood 2) First one
    3) Iron wood 4) Thunder core
15. 2031-32 నాటికి ఎన్‌టీపీసీ గ్రూప్ సవరించిన థర్మల్ సామర్థ్యం అదనపు లక్ష్యం ఏమిటి?
    1) 25,000 మెగావాట్లు
    2) 26,000 మెగావాట్లు
    3) 28,000 మెగావాట్లు
    4) 30,000 మెగావాట్లు

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1. 3 | 2. 2 | 3. 1 | 4. 3 | 5. 2 |
| 6. 1 | 7. 3 | 8. 3 | 9. 3 | 10. 2 |
| 11. 4 | 12. 3 | 13. 4 | 14. 3 | 15. 4 |



1. డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మోదీ దీన్‌బంధు చోటురామ్ థర్మల్ పవర్ ప్లాంట్‌కు శంకుస్థాపన ఎక్కడ చేశారు?
   1) గుజరాత్ 2) హర్యానా
   3) మహారాష్ట్ర 4) మధ్యప్రదేశ్
2. భారతదేశ ఔషధ, వైద్య పరికరాల రంగం 2024 ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు ఎన్ని కోట్ల రూపాయల ఎఫ్‌డీఐని ఆకర్షించింది?
   1) రూ.11,888 కోట్లు
   2) రూ.12,988 కోట్లు
   3) రూ.13,088 కోట్లు
   4) రూ.14,188 కోట్లు
3. మహిళా అంతరిక్ష పర్యాటక సిబ్బందిని ఏప్రిల్ 14న తీసుకెళ్లిన రాకెట్ పేరు?
   1) ఫాల్కన్ 2) న్యూ షెపర్డ్
   3) స్టార్‌షిప్ 4) అట్లాస్ వీ
4. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలకు ఏ దేశం మరోసారి మద్దతు తెలిపింది?
   1) రష్యా 2) యూఎస్ఏ
   3) యూకే 4) ఫ్రాన్స్
5. భారత ప్రభుత్వానికి ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ కార్యాలయం విడుదల చేసిన ఇంటర్నేషనల్ టెక్నాలజీ ఎంగేజ్‌మెంట్ స్ట్రాటజీ ఫర్ క్వాంటం ఏ ఎడిషన్?
   1) మొదటి 2) రెండో
   3) మూడో 4) నాలుగో
6. భూమి రికార్డుల నిర్వహణ కోసం భూ భారతి పోర్టల్‌ను ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?
   1) తెలంగాణ 2) ఏపీ
   3) కర్ణాటక 4) మధ్యప్రదేశ్
7. మౌలిక సదుపాయాలను రక్షించడానికి క్యూన్‌యూ ల్యాబ్స్ ప్రారంభించిన వేదిక పేరు ఏమిటి?
   1) Q-Secure 2) Q-Force
   3) Q-Shield
   4) Quantum project
8. క్రిసిల్ ప్రకారం 2026 ఆర్థిక సంవత్సరంలో దేశ జీడీపీ వృద్ధి రేటు అంచనా?
   1) 5.8 శాతం 2) 6.2 శాతం
   3) 6.5 శాతం 4) 6.8 శాతం

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1. 2 | 2. 1 | 3. 2 | 4. 1 | 5.1 |
| 6. 1 | 7. 3 | 8. 3 | | |

1. ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు?
   1) ఏప్రిల్ 18 2) ఏప్రిల్ 20
   3) ఏప్రిల్ 16 4) ఏప్రిల్ 21
2. తెలంగాణకు చెందిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఏ రాష్ట్రంలోని నైనికోల్ బ్లాక్‌లో అధికారికంగా బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించింది?
   1) మహారాష్ట్ర 2) ఛత్తీస్‌గఢ్
   3) పశ్చిమబెంగాల్ 4) ఒడిశా
3. ద్వైపాక్షిక డస్టిక్ సైనిక వ్యాయామం భారత్, ఏ దేశ సాయుధ దళాల మధ్య నిర్వహిస్తారు?
   1) కజకిస్థాన్ 2) ఉజ్బెకిస్థాన్
   3) తజకిస్థాన్ 4) తుర్క్మెనిస్థాన్
4. 2030 నాటికి 20,000 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని లక్ష్యంగా చేసుకొని ప్రైవేటు పునరుత్పాదక ఇంధన సంస్థలతో రూ.29,000 కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలపై సంతకం చేసిన రాష్ట్రం ఏది?
   1) తమిళనాడు 2) కర్ణాటక
   3) తెలంగాణ 4) రాజస్థాన్
5. వేడిగాలులు, వడదెబ్బలను ‘రాష్ట్ర-నిర్దిష్ట విపత్తులు’గా ఏ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వర్గీకరించింది?
   1) తెలంగాణ 2) కేరళ
   3) బీహార్ 4) రాజస్థాన్
6. ఇండస్‌ఇండ్ బ్యాంక్ డిప్యూటీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) సంతోష్ కుమార్
   2) అరుణ్ ఖురానా
   3) ఆయుష్మాన్ ఖురానా
   4) ప్రతీక్ జైన్
7. 2025, ఏప్రిల్‌లో ఆరోగ్య సంరక్షణ ప్రాప్యతను మెరుగుపరచడానికి ఏ రాష్ట్రం/కేంద్ర పాలిత ప్రాంతం E-SEHAT యాప్‌ను ప్రారంభించింది?
   1) జమ్మూకశ్మీర్
   2) అరుణాచల్ ప్రదేశ్
   3) లక్షదీవులు 4) సిక్కిం
8. ఒలికాటన్ సైనిక విన్యాసాల కోసం యూఎస్ యాంటీ షిప్ క్షిపణి వ్యవస్థ NMESISని మోహరించినట్లు ఏ దేశం నిర్ధారించింది?
   1) జపాన్ 2) దక్షిణ కొరియా
   3) ఫిలిప్పీన్స్ 4) ఆస్ట్రేలియా

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 1 | 2. 4 | 3. 2 | 4. 3 |
| 5. 1 | 6. 1 | 7. 1 | 8. 3 |

1. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 2024 సంవత్సరానికి ఎన్ని మిలియన్ల మంది ప్రయాణికులతో ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే 9వ విమానాశ్రయంగా ర్యాంక్ పొందింది?
   1) 77 2) 80
   3) 75 4) 60
2. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించుకోవాలని ఏ నగరం ప్రకటించింది?
   1) లాస్ ఏంజెల్స్ 2) న్యూయార్క్
   3) చికాగో 4) ఫోనెక్స్
3. భారతదేశ 52వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ప్రమాణ స్వీకారం చేశారు?
   1) జస్టిస్ బీఆర్ గవాయ్
   2) జస్టిస్ సూర్యకాంత్
   3) జస్టిస్ విక్రమ్ నాథ్
   4) జస్టిస్ బేళ త్రివేది
4. భారతదేశంలో రైలులో ఏటీఎం ఏర్పాటు చేసిన మొదటి బ్యాంకు ఏది?
   1) బ్యాంక్ ఆఫ్ ఇండియా
   2) బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
   3) బ్యాంక్ ఆఫ్ బరోడా
   4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
5. పీఎన్‌బీ దాని ఎన్నో వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా 34 కొత్త ఉత్పత్తులను ప్రారంభించింది?
   1) 129 2) 130
   3) 131 4) 132
6. 2025, మార్చిలో దేశ రిటైల్ ద్రవ్యోల్బణం రేటు ఎంత?
   1) 4.25 శాతం 2) 3.75 శాతం
   3) 3.61 శాతం 4) 3.34 శాతం
7. 15వ బ్రిక్స్ వ్యవసాయ మంత్రుల సమావేశం 2025లో ఎక్కడ జరిగింది?
   1) బ్రెజిల్ 2) ఇండియా
   3) దక్షిణాఫ్రికా 4) చైనా
8. నగదు రహిత చెల్లింపుల చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) ఆకాశ్ సిన్హా 2) పీయూష్ అంచ్లియా
   3) రీజు దత్త 4) నితిన్ చౌగ్
9. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ శ్రేయాస్ అయ్యర్, జార్జియా వోల్‌ను వరుసగా 2025, మార్చికి ఐసీసీ పురుషుల, మహిళల ప్లేయర్స్ ఆఫ్ ది మంత్‌గా ప్రకటించింది. జార్జియా వోల్ ఏ దేశానికి చెందినవారు?
   1) ఇంగ్లండ్ 2) న్యూజిలాండ్
   3) ఆస్ట్రేలియా 4) దక్షిణాఫ్రికా
10. 2025, మార్చిలో దేశ డబ్ల్యూపీఐ ఆధారిత ద్రవ్యోల్బణ రేటు ఎంత?
    1) 1.96 శాతం 2) 2.38 శాతం
    3) 2.05 శాతం 4) 3.10 శాతం
11. 2025లో ఐదో ఆసియా యూత్ పారా గేమ్స్‌కు ఆతిథ్యం ఇచ్చే నగరం ఏది?
    1) తాష్కెంట్ 2) అబుధాబి
    3) దోహా 4) దుబాయ్
12. చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ఎంఎస్ ధోని తన కెరీర్‌లో మరో రికార్డును సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో 200 ఫీల్డింగ్ డిస్మిసల్స్ పూర్తి చేసిన తొలి ఆటగాడిగా నిలిచాడు. ఈ మైలురాయిని ఏ జట్టుపై సాధించాడు?
    1) ముంబై ఇండియన్స్
    2) గుజరాత్ టైటాన్స్
    3) కోల్‌కతా నైట్‌రైడర్స్
    4) లక్నో సూపర్ జెయింట్స్
13. ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ అథ్లెట్స్ కమిషన్ చైర్‌పర్సన్‌గా ఎవరు ఎన్నికయ్యారు?
    1) ఎస్ సతీశ్ కుమార్
    2) మీరాబాయి చాను
    3) పీవీ సింధు
    4) మేరీకోమ్

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1. 1 | 2. 2 | 3. 1 | 4. 2 | 5. 3 |
| 6. 4 | 7. 1 | 8. 2 | 9. 3 | 10. 3 |
| 11. 4 | 12. 4 | 13. 2 | | |

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్,
హైదరాబాద్
9652578639

